17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 31 మార్చి 2024 | పేజీలు 10

### తాగునీటికి ఇబ్బంది లేకుండా

# చర్యలు తీసుకోవాలి

నీటి వృధాపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

- పెండింగ్ లేకుండా అవసరమైన చోట తాగునీటి పథకాలకు మరమ్మతు పనులు చేపట్టాలి
- ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



గార్లదిన్నె , మేజర్ న్యూస్ : వేసవికాలంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న, కల్లూరు గ్రామం వద్ద నున్న పెన్నా నదిలో తాగునీటి పథకాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలని, నీటి వృధాపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో తాగునీటి పథకాలను పరిశీలించి మిగతా 4లో

# నమో లక్ష్మీనారసింహా...

### గోవిందా.. గోవిందా.. నామస్మరణతో మారుమోగిన కదిరి

- అత్యంత వైభవంగా సాగిన శ్రీవారి బ్రహ్మరథం
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు



హిందూపురం క్రాస్‌లో బ్రహ్మరథోత్సవం



శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీవారి బ్రహ్మ రథోత్సవం (తేరు) అత్యంత వైభవంగా సాగింది. తిరువీధులు శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి నామస్మరణతో మారుమోగాయి. పక్షం రోజులుగా జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలలో బ్రహ్మరథోత్సవం అత్యంత ప్రీతిపాత్రమైన ఉత్సవం. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి 7:45 వరకు ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహాచార్యులు రథారోహణం గావించారు.

కదిరి, మేజర్ న్యూస్

బ్రహ్మరథం వద్ద పుణ్యాహవచనం, బలిహరణ, కుంభ హారతి, అనంతరం స్వామివారి ఆరాధన అక్షతారోహణం, యురతారణం పూజలు చేసి శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారిని బ్రహ్మరథంపై కూర్చోబెట్టారు. శ్రీవారి బ్రహ్మరథం 8.00 గంటలకు తిరువీధు లలో ముందుకు సాగింది. తిరిగి యథా స్థానానికి 12.51 గంటలకు చేరుకొంది. తిరువీధులలో బ్రహ్మరథం వస్తుండగా భక్తులు దవనం మిరియాలు చల్లి మొక్కలు తీర్చుకున్నారు. తేరు పై మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, బిజెపి రాష్ట్ర ఉపాధ్య క్షులు విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకులు వంశీకృష్ణ రథం గమనాన్ని భక్తులకు వివరిస్తూ శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి గోవింద నామస్మరణలు చేయించారు. మిగతా 04



బ్రహ్మరథం ముందు పూజలు చేస్తున్న అర్చకులు

- ఇళ్ల నిర్మాణాలపై పేదల్లో ఆందోళన
- కాంట్రాక్టర్లతో హౌసింగ్ సిబ్బంది కుమ్మక్కు
- క్యూరింగ్, సిమెంట్ లేక నెర్రెలు విడుస్తున్న వైనం
- ఇంటి యజమానులు లేకుండానే నిర్మాణాలు
- భారీ వర్షాలు వస్తే కూలిపోయే ప్రమాదం ఉంటుందన్న లబ్ధిదారులు

# అంతా నాసిరకం పనులే!!



ధర్మవరం మేజర్ న్యూస్ :

ధర్మవరం పట్టణం సత్యసాయి నగర్ కు చెందిన అరుణ. ఈమెకు రేగాటిపల్లి కొండ కింద 2058 నెంబర్ గల ప్లాట్ ను కేటాయించారు. ఈమెకు ఇల్లు కట్టించుకునే స్థోమత లేకపోవడంతో హౌసిం గ్ అధికారులను ఆశ్రయించారు. అందుకు హౌసింగ్ ద్వారా నిర్మాణం చేపడతామని ఆమె హామీ ఇవ్వడంతో ఆమె ఆనందంతో మునిగితేలారు. అనంతరం ఒక నెల తర్వాత ఫ్లాట్ లోకి వెళ్లి చూడగా అక్కడ ఇల్లు వెలసింది. తీరా చూస్తే ఇల్లంతా నాసిరకం పనులే. ఎక్కడ చూసినా నెర్రేలు విడిచి కూలిపోవడానికి 03



### ముఖ్యమంత్రికి

# జిల్లాలో ఘన స్వాగతం

- జన సంద్రమైన గుత్తి
- ఎటు చూసినా జన సునామి
- అనంతపురం పులకించింది
- ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన జిల్లా ప్రజానీకం

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లాలో అపూర్వ స్వాగతం లభించింది. అనంతపురం జిల్లాకు కర్నూలు జిల్లా రాతన నుంచి శనివారం ఉదయం బస్సు యాత్ర ప్రారంభమైంది. అనంతరం ఆయన గుత్తి సమీపంలోని బసినేపల్లి తాండ మీదుగా గుత్తి ఆర్ఎస్, గుత్తి పట్టణానికి చేరుకున్నారు. కిలోమీటర్ల మేర జనసంద్రంతో గుత్తిలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఇసుక వేసినా రాలనంత జనం పెద్ద ఎత్తున గుత్తి పట్టణానికి చేరుకొని ఆయనను అభివాదం చేశారు. మిగతా 04



# టీడీపీలో జోష్

- వైసిపి వీడి టిడిపిలో చేరికలు
- రామగిరి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచన

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా రామగిరి మండలం కొత్తగాదిగకుంట గ్రామానికి చెందిన వైసీపీ, బీజేపీ నాయకులు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వైసీపీలో ఎలాంటి ప్రధాన్యం లేదని.. పైగా ఏ పని చేయాలన్నా అడ్డుపడుతున్నారని వారు అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, ఏదైనా పని చేయాలంటే అది పరిటాల సునీతతోనే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. అందుకే తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. మరోవైపు మాజీ మంత్రి సునీత మాట్లాడుతూ వైసీపీ నుంచి రానున్న రోజుల్లో ఇంకా వలసలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వలనే మిగతా 04

## ఎడిపై పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు లేవు

### డీఈఓ వరలక్ష్మి స్పష్టీకరణ



డిఈఓ వరలక్ష్మి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురము జిల్లా బుక్కరాయసముద్రము మండలం, వడియంపేట గ్రామంలోని ఎడిపై పాఠశాల యాజమాన్యం వారు 1 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు అడ్మిషన్లు చేస్తున్నారని తెలిసింది. సదరు యాజమాన్యము వారు పాఠశాల ప్రరంభించుటకు ప్రభుత్వము నుండి ఎటువంటి అనుమతి ఉత్తర్వులు పొందలేదని డి ఈ ఓ వరలక్ష్మి స్పష్టం చేశారు. కావున తల్లిదండ్రులు ఎడిపై పాఠశాల లో వారి యొక్క పిల్లలను చేర్పిస్తే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ గుర్తింపు వున్న పాఠశాలల్లో మాత్రమే తమ పిల్లలను చేర్పించాలని డిఈఓ తల్లిదండ్రులకు సూచించారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

### వజ్రకరూర్ రెండో మండల విద్యాశాఖ అధికారి తిమ్మప్ప

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు వజ్రకరూర్ మండల విద్యాశాఖ అధికారులు ఎర్రి స్వామి, తిమ్మప్ప ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో ఒకేషనల్ థియరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 78 ముంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 65 మంది విద్యార్థులు హాజరయ్యారు. 13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. నేటితో పదో తరగతి పరీక్షలు ముగిసినట్లు వెల్లడించారు. పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి సమస్యలు చోటు చేసుకోకుండా పరీక్షల నిర్వహణకు తమ వంతు తోడ్పాటు అందించిన మండల వ్యాప్తంగా అందరూ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజా రవాణా సంస్థ, పాత్రికేయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎర్రి స్వామి, తిమ్మప్ప తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని లక్ష్మీ నగర్ కు చెందిన రషీద్ (35) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సిండికేట్ నగర్ సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం పోస్టల్ డివిజన్ పరిధిలో శనివా రం సిండికేట్ నగర్ సబ్ పోస్ట్ ఆఫీసు జిల్లా పోస్టల్ సూపరింటెండెట్ వండాన హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోస్టల్ సూపరింటెండెట్ మాట్లాడుతూ ప్రజలు అందరూ సబ్ పోస్ట్ ఆఫీసును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఏ ఎస్ పి అనురాధ, ఉమా మహేశ్వర, ధనుంజయ, పిఆర్వో ప్రమోద్ కుమార్ రెడ్డి, పోస్టల్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నారాయణ సేవ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నవజాత శిశువుల లోపల నిర్ధారణ మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు ఆర్థో విభాగం వారు ఏర్పాటు చేసినటువంటి ఉచిత నేత్ర పరిక్షలు మరియు కళ్ళద్దాలు వితరణ కార్యక్రమానికి హజరైనటువంటి వారికి నారాయణ సేవ (అన్నదానం) కార్యక్రమం ఏర్పాటు చేసామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, జిల్లా త్వరిత చికిత్స కేంద్రం మెడికల్ ఆఫీసర్ శ్రీవిద్య, ఆర్థో విభాగం వైద్యాధికారి ఆత్మరాం, జిల్లా త్వరిత చికిత్స కేంద్రం మేనేజర్ రజిత, జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ఉద్యోగులు, డా. నారాయణ స్వామి, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## సమన్యాయం అడిగితే సమాధానం చెప్పలేక అక్రమ అరెస్టులు : సాకే హరి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** పరిపాలనలో సమాన వాటా అడగడము మా తప్పెలా అవుతుందని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ప్రశ్నించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్సై నాగ మధు పోలీస్ సిబ్బందితో వచ్చి సాకే హరిని ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ తమ సామాజిక వర్గాలకే పెద్ద పీట వేశాయని పూర్తిగా అధిక శాతం జనాభా కలిగిన బహుజనులకు మోసం చేసే విధంగా ఎంపిక ప్రక్రియ జరిగిందని ఆవేదన చెందారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ తమ సామాజిక వర్గాలకే అత్యధిక సీట్లు కేటాయించి బడుగు బలహీన, దళిత గిరిజన మైనార్టీ వర్గాలను రాజకీయంగా ఎదగకుండా సమాధి చేశాయన్నారు. సమ న్యాయం అడిగితే సమాధానం చెప్పలేకనే సీఎం పర్యటన సందర్భంగా అరెస్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సాకే హరి అరెస్ట్ విషయం తెలుసుకున్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల నాయకులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకొని సాకే హరికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ఈశ్వరయ్య, వంశీ, రాజు, కెఎన్,పిఎస్ నల్లప్ప, అనిల్, గోపాల్, మైనార్టీ ఇర్ఫాన్, మహమ్మద్ రఫి, బాషా, గౌస్, ఎస్సీ,ఎస్టీలు రామకృష్ణ, నారాయణ స్వామి, గణేష్, లాలెప్ప, రామాంజినేయులు, గోవిండ్ తదితరులు పాల్గొన్నారు.




సాకే హరిని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన తహశీల్దారు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని నెంబర్ ఫైవ్ పాఠశాలలో నిర్వహించిన మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం తహశీల్దార్ మోహన్ వల్లి తనిఖీ చేశారు. కరేపాక రైస్ బెల్లం, అన్నం చారు, మజ్జిగను పరిశీలించారు. వంటలు రుచిగా ఉన్నాయి అని ఇలాగే కంటిన్యూ చేయాలని భోజన నిర్వాహకులకు తెలిపారు. పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని వారికి తెలిపారు.

## ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు జరగకూడదు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మం డల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశా లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం తహశీల్దార్ మోహన వల్లి ఎలక్షన్ సెక్టార్ నాగేశ్వర్ రెడ్డి విఆర్ఓ వెంకటేష్ పరిశీలించారు. ఓటు వేసే సమయంలో ఓటర్లకు ఏలాంటి ఇబ్బం దులు కలకూడదని, ముఖ్యంగా త్రాగునీరు, మందులు వంటి అందుబాటులో ఉండాలని, ఎటువంటి సమస్యలు రాకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తహశీల్దార్ మోహన్ వల్లి తెలిపారు.

## వధూవరులను దీవించిన మెట్టు గోవిందరెడ్డి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామం వాస్తవ్యులు దురుగప్ప కుమార్తె గాయత్రి వివాహానికి మెట్టు గోవిందరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పండితుల వేదమంత్రాలతో ఒకటైన మీ దాంపత్య జీవితం వందేళ్లు హాయిగా సాగిపోవాలని రాయదుర్గం నియోజకవర్గం ఎస్ ఆర్ సి పి ఎమ్మెల్యే అభ్యర్థి గోవింద్ రెడ్డి, మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. శనివారం గుమ్మగట్ట మండలం పులకుంట దురుగప్ప సతీమణి దంపతుల ఆహ్వానం మేరకు నూతన వధూవరులు ఆశీర్వదించి మీ దాంపత్య జీవితంలో ఎలాంటి పొర పొచ్చాలకు తావివ్వకుండా అన్యోన్య జీవితాన్ని సాగించాలని ఆయన నూతన వధూవరులకు తెలిపారు. మీ కొత్త జీవితంలో ఎలాంటి సమస్యలు రాకుండా మసులకుంటూ మీ ముందు తరాల వారికి మీ దాంపత్య జీవితం కొనసాగాలని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు రాజు, రామాంజిని, వన్నూర్ స్వామి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు మద్దతు ఇవ్వండి : జయరాం సోదరులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు జయరాం తనయుడు తెలుగుదేశం పార్టీ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ పరిచయ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో నివాసం ఉంటున్న గుమ్మనూరు బ్రదర్స్ భాస్కర్, కృష్ణమూర్తి, రవికుమార్‌ను మరియు పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోని మొండ్ల కేశవ భారతీయ జనతా యువ మోర్చా జిల్లా కార్యదర్శి అనంతపురం సోమప్ప, పక్కీరప్ప, అశోక్, శ్రీను, అంజి సాయి, సన్నీ సాయికిరణ్, వేణుమాధవ్, పవన్, మహేంద్ర తదితరులను మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు మద్ధతు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది.

## శ్రీ కృష్ణదేవరాయ బలిజ కళ్యాణమండప ప్రారంభోత్సవానికి హాజరైన గుమ్మనూరు సోదరులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో బలిజ సంఘం డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆహ్వానం మేరకు శ్రీకృష్ణదేవరాయ బలిజ కల్యాణమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. తదనంతరం పట్టణంలో పరిచయ కార్యక్రమంలో భాగంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను కలవడం జరిగింది.



## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన 14 కుటుంబాలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం చింతర్లపల్లి గ్రామానికి చెందిన 14 యాదవ కుటుంబాలు కళ్యాణదుర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్ మాజీ ఎంపీపీ చితప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా పార్టీలోకి వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సమన్వయ సభతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తహశీల్దారు



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట తహశీల్దారు వారి కార్యాలయం నందు చౌక దుకాణ డీలర్లు/ ఎండియు ఆపరేటర్లు మరియు వీఆర్వో లకు సమన్వయ సభను తహశీల్దారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి జరగబోవు నిత్యావసర వస్తువుల పంపిణీ యందు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ తగు సూచనలు ఇవ్వడమైనది. సాధారణ ఎన్నికలలో భాగంగా ఎంసిసి పైన అవగాహన కల్పిస్తూ మరియు పెన్షన్ల పంపిణీ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవో ఎటువంటి రాజకీయ కార్యకలాపాలలో పాల్గొనకూడదని తెలియజేయడం జరిగింది.

## మృతదేహానికి నివాళులర్పించిన మెట్టుగోవిందరెడ్డి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం సిగేదొడ్డ గ్రామ వాస్తవ్యులు వరలక్ష్మి స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి ఇంటికి వెళ్లి వరలక్ష్మి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి : మెట్టు

### ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు... ప్రతీ ఇంటా ఆనందం



డి హీరేహాళ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లింగమనల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సమన్వయకర్త అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి దర్శించుకొని ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. లింగమనల్లి, జాజురకల్, హిర్దేహాల్‌లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి సుడిగాలిలా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మెట్టు విశ్వనాథ్ రెడ్డి నిర్వహించారు. మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని స్థానిక ప్రజలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైఎస్సార్‌సిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సీఎంగా ఉంటేనే సంక్షేమ ఫలాలు

### - "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేద్దాం..

### -శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, లేకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు తెలిపారు. బుక్కరాయసముద్రం మండల కేంద్ర పరిధిలోని ఆనంతసాగర్ కాలనీ, విజయ నగర్ కాలనీలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టారు. స్థానిక పార్టీ శ్రేణులు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, నిరుపేద కుటుంబం నుంచి మీ బిడ్డగా వస్తున్న తనను గెలిపించాలని అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్ర సుభిక్షంగా ఉందన్నారు. ప్రభుత్వ బడులు బాగుపడుతున్నాయని, తమ పిల్లల చదువులు మెరుగుపడుతున్నాయని ప్రతి గుండె చెబుతుందన్నారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం వద్దని అడ్డుకున్న చంద్రబాబు నాయుడుకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలని మోసం చేయటానికి పొత్తులతో వస్తున్న టీడీపీని ఇంటికి పంపాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటే ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంతా నాసిరకం పనులే!!

మొదటి పేజీ తరువాయి

సిద్ధంగా ఉంది అన్నట్లు కనిపిస్తోంది. ఆ ఇంటి నిర్మాణం చూసి ఏడవాలో సంతోషించాలో అర్థం కాని పరిస్థితి ఆ పేద మహిళలకు ఎదురవుతోంది. కనీసం యజమాని సమక్షంలో నిర్మాణం చేపట్టాల్సిన కాంట్రాక్టర్ చెడి చప్పుడు కాకుండా కట్టేసి బిల్లులు కూడా డ్రా చేసుకోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఆ పేద మహిళలకు ఎదురవుతోంది.

ఇది ధర్మవరం హౌసింగ్ అధికారులను నమ్మి ఇంటి నిర్మాణాలు చేసుకున్న పేదలకు నాసిరకం పనుల వల్ల ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు కూలిపోతాయి అన్న సందిగ్ధం నిత్యం వెంటనే పరిస్థితి ఇక్కడ నెలకొంది. పేదవాళ్లంటేనే అలుసైపోనాది అనడానికి చక్కెర తార్కాణం వారి కోసం ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలే. పేదలకు ఇచ్చిన ప్రభుత్వ స్థలంలో సొంతంగా ఇంటిని నిర్మించుకోలేని నిరుపేదలకు హౌసింగ్ ద్వారా ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఇంటి నిర్మాణాల్లో కూడా కాంట్రాక్టర్లు హౌసింగ్ అధికారులు కుమ్మక్కై వారికి ఇచ్చే అరకొర ప్రభుత్వ సొమ్ములో కూడా దోచుకొని నాసిరకం పనులు చేపడుతూ పేదల సొంతింటి కలను కలగనే మారుస్తున్నారు. పేదరికం ఆసరాగా తీసుకొని ప్రభుత్వమిచ్చే సొమ్ములో ఇంటిని కట్టిస్తామంటూ ముందుకు రావడంతో పేదలు ఆనందంగా ఒప్పుకున్నారు. వారి ఆనందం ఇంటి నిర్మాణం పూర్తయితే గాని తెలియడం లేదు. ఇంటి నిర్మాణమంతా నాసిరకం పనులు చేయడంతో ఆ పేదల బాధలు వర్ణనాతీతం. నాసిరకం ఇటుకతో పాటు సిమెంట్ తగినంత వాడకపోవడం కనీసం క్యూరింగ్ కూడా పెట్టకపోవడంతో ఇంటి నిర్మాణం మధ్యలోనే పలు ఇళ్లకు నెర్రలు విడిచడం తో ఇంటి భద్రత పేదల్లో ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రభుత్వం రూ. 1.80 లక్షలు బిల్ అందిస్తుండగా అందులో 18x18 సైజులో ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. గోడల సైజు ఫోను అర సెంటులో నిర్మాణాలు సాగిస్తునడం వల్ల మనుషులు నివాసానికి ఎటువంటి ఉపయోగం ఉండదని పేద లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పునాది గోడలన్నీ నాసిరకమే... హౌసింగ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పేదల నిర్మాణాలన్నీ నాసిరకాన్ని తలపిస్తున్నాయి. అక్కడ పునాదులు గోడలు సైతం పూర్తిగా నాసిరక నిర్మాణాలు చేపట్టడం వల్ల గోడలన్నీ పర్రెలు విడిచి పైనుంచి కింద వరకు ఇసుక తప్ప సిమెంట్ మాత్రం



మచ్చుకైనా కనపడని పరిస్థితి అక్కడ నెలకొంది. కనీసం క్యూరింగ్ కూడా సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎప్పుడు కూలిపోతాయి అన్న ఆందోళన ప్రతి ఒక్క లబ్ధిదారులు నెలకొంది. ధర్మవరంలోనీ వివిధ ప్రాంతాల్లో పేదల కోసం పదివేలకు పైగా ఇంటి పట్టాలు పేదలకు పంపిణీ చేశారు. పేదల నివాసాలకు ఉపయోగపడని కొండ ప్రాంతంలో పట్టాలి ఇవ్వడం వల్ల చాలామంది పేదలు నిర్మాణాలకు ముందుకు రావడం లేదు. ఆ పట్టాలు వెనక్కి తీసుకోమన్న ప్రభుత్వ మహంగీకరించకపోవడంతో చేసేదిలేక హౌసింగ్ అధికారులు ఆశ్రయిస్తే వారు మాత్రం పేదల కోసం నాణ్యతగా నిర్మించాల్సింది పోయి కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పేదలను నిలువు దోపిడీకి గురిచేసి వారి సొంత ఓ కలగానే మార్చేస్తున్నారన్న ఆందోళనలను పేదల వ్యక్తం చేస్తున్నారు.

**లబ్ధిదారు లేకుండానే....** కొందరు లబ్ధిదారులు ఆ ఉన్న పట్టా ఎక్కడ తిరిగి లాక్కుంటారు అన్న భయంతో హౌసింగ్ అధికారులు సంప్రదించి వచ్చే ప్రభుత్వ బిల్లుతోనే నిర్మాణం చేపట్టాలని అభ్యర్థించడంతో అందుకు హౌసింగ్ అధికారులు తగిన చర్యలు చేపట్టారు. అదే అదునుగా భావించిన కాంట్రాక్టర్లు లబ్ధిదారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండానే ఇంటి నిర్మాణ పనులు చేపట్టడం ప్లాట్ చూడడానికి వెళ్లిన తన స్థలంలో నిర్మాణాలు చేపట్టిన విషయాన్ని కళ్లారా చూసి నివ్వేరపోయే పరిస్థితి అక్కడ పేదల్లో నెలకొంది. లబ్ధిదారులు లేకుండానే నిర్మాణాలు చేపట్టడం వల్ల నాసిరకంగా మారిందని మా సమక్షంలో నిర్మాణాలు చేపట్టి ఉంటే ఈ పరిస్థితి దాపురించేది కాదంటూ తమ ఆందోళనను పేదలు వ్యక్తం చేయడంతో పాటు హౌసింగ్ అధికారులను నిలదీసే పరిస్థితి ఇక్కడ ఏర్పడుతోంది. లబ్ధిదారులు ఎవరైనా తన బాధను తట్టుకోలేక హౌసింగ్ అధికారులు కాంట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తే మళ్లీ తూతూ మంత్రంగా పనులు చేపట్టి బిల్లులు చేసుకుంటున్నారు అన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. నాసిరకం నిర్మాణాల వల్ల బలమైన వర్షాలు వస్తే తమ ఇండ్లు ఎక్కడ పడిపోతాయి అన్న ఆందోళన ప్రతి లబ్ధిదారులను పట్టిపీడిస్తోంది. ఇప్పటికైనా హౌసింగ్ అధికారులు తమకిచ్చిన ఒక సెంటు స్థలంలో పూర్తిగా ఇంటి నిర్మాణం నాణ్యతగా ఉండేలా చేపట్టి మా పేదింటి కలను సాకారం చేయాలని పలువురు పేదలు కోరుకుంటున్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఆర్థిక అభివృద్ధి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆవులెన్న, విరుపాపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం "బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమం జరిగింది. టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమ్ సింహా పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. మండల నాయకులు కన్వీనర్ ప్రసాద్ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, ఆవులన్న శివయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, విరుపాపల్లి రాధాకృష్ణ, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి, మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి మహాశక్తి, యువగళం, అన్నదాత, పూర్ టు రిచ్, ఇంటింటికీ నీరు, బీసీలకు రక్షణ చట్టం చేపట్టబోయే పథకాల గురించి వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలో కొస్తే వారు ఇచ్చే సంక్షేమ పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు మరింత ఆర్థిక అభివృద్ధి చేకూరుతుం దని వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి మందికించిందని ఒకవైపు బటన్ నొక్కి



సంక్షేమ పథకాలు విడుదల చేసి మరోవైపు ధరలు పెంచుతున్నాడని జగన్‌ని ఇంటికి పంపించి చంద్రబాబుని గెలిపించుకుందామని తెలిపారు. అనంతరం రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సుబ్బన్న, ఎర్రి స్వామి, వెంకటస్వామి, గోపాల్, సుబ్బన్న, మాజీ సర్పంచ్ పెన్నయ్య, గంగమ్మ, వన్నురక్క, లక్ష్మీదేవి కొట్టాల సునీల్, రమేష్ దుద్దేకుంట రమేష్ విరుపాపల్లి బోయ వన్నూరు స్వామి, వెంకటేశులు, హరికృష్ణ ఓబులప్ప కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో హెల్ప్ లైన్ సెంటర్

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగరప్రజల సౌకార్యర్థం, అనంతపురము నగరపాలక సంస్థ వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేలా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ ఆదేశించారు. వార్డు నందు వాటర్ సప్లై ,వాటర్ లీకేజెస్, స్ట్రీట్ లైటింగ్, శానిటేషన్ తదితర సమస్యలు ఏవైనా మా దృష్టికి తీసుకురావటనికై నగరపాలక సంస్థ హెల్ప్ లైన్ సెంటర్ కు 08554-274765, 230234 కాల్ చేసి మీ యొక్క సమస్యను తెలియజేయగలరని కోరారు. సంబంధిత ఉద్యోగులు వెంటనే వాటిపై దృష్టి సాదించి సమస్యను పరిష్కరించేందుకు నమోదు చేసుకున్న ప్రజల నుండి వచ్చిన కాల్స్‌కు హాజరు కావాలని తెలపడం అయినది. ఈ సౌకర్యాన్ని నగరప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేయడమైనది. ప్రజలు తెలిపిన సమస్యలనూ అలసత్వం వహించిన యెడల సంభాదిత ఉద్యోగుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోన బడునని అధికారులకు ఆయన ఆదేశించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు వేకువ జామునే స్వామివారికి ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. నరసింహ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ భక్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో ఆసీనులను చేశారు. తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భాజా భజంత్రీలు నడుమ ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం నరసింహ స్వామికి ప్రాకారోత్సవం జరిపి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం లో కొలువు తీర్చారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్ ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నాగేంద్ర, నరసింహులు, సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## నమో లక్ష్మీ నారసింహా..

మొదటి పేజీ తరువాయి

భక్తులు గోవిందా.. గోవిందా... అంటూ శ్రీవారి రథాన్ని తిలకించారు. శుక్రవారం రాత్రి నుంచి రథోత్సవంను తిలకించడానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కదిరి వీధులు కిక్కిరిసి పోయాయి. మిద్దెలు మేడలు గోపురాలు చెట్లపై నుంచి ఎక్కిన భక్తులు స్వామివారి బ్రహ్మ రథోత్సవాన్ని తిలకించారు. తేరు పై దవనం మిరియాలు చల్లి భక్తి ని చాటుకున్నారు. లక్షలాది మంది భక్తులు బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్నారు. తిరువీధుల్లో రథం సులభంగా కదిలేందుకు గంగిరెడ్డిపల్లి, గజరెడ్డిపల్లి, మూర్తి పల్లి , కూట గుళ్ల, బేరిపల్లి కి చెందిన స్వామి వారి కాపులు తెడ్లు వేస్తూ సహకరించారు. రథం ఆగిన ప్రతిచోట అర్చకులు స్వామివారికి మహా మంగళహారతి ఇవ్వడంతో భక్తులు గోవిందా గోవిందా నామస్మరణ చేశారు. శ్రీవారి రథంపై ఉన్న దవళం, మిరియాలు, పూలు తీసుకుంటే మంచి జరుగుతుందని భక్తులు వాటికోసం ఎగబడ్డారు. మండు టెండను సైతం లెక్క చేయకుండా శ్రీవారి భక్తులు, యువ త రథాన్ని లాగుతూ గోవింద నామస్మరణ లతో మార్మోగించారు.

రథం లాగే భక్తులకు పట్టణ ప్రజలకు చల్లని వాటర్ ప్యాకెట్లు అందిస్తూ ఎండ వేడిమి నుంచి స్వాంతన కల్పించారు. యువత వసంతాలు చల్లుకుం టూ బ్రహ్మ రథోత్స వంలో పాల్గొన్నారు. బ్రహ్మ రథోత్సవాన్ని తిలకించడానికి రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### రథోత్సవాన్ని ప్రారంభించిన ప్రముఖులు

శ్రీమత్ లక్ష్మీ నరసింహ స్వామిని బ్రహ్మ రథోత్సవాన్ని శనివారం ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ పివి సిద్ధారెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మె ల్యే ఎంఎస్ పార్థ సారథి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్, పూల శ్రీనివాసులు రెడ్డి వజ్ర భాస్కర్ రెడ్డి ఇతర ప్రముఖులు తేరు మోకులు లాగి రథంను ప్రారంభించారు.

### పోటెత్తిన భక్త జనం

**బహ్మారథంలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ కట్టిన భక్తులు**



ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం శనివారం అత్యంత వైభవంగా సాగింది. బ్రహ్మ రథోత్సవాన్ని లక్షలాది మంది భక్తులు వీక్షించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. మధ్యాహ్నం 12:51 గంటలకు బ్రహ్మరథం తిరిగి యథా స్థానానికి చేరుకుంది. శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోవడానికి భారీ క్యూ లైన్లు ఏర్పాటు చేసి రథంపై ఉన్న స్వామివారిని మధ్యాహ్నం నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులు దర్శించుకున్నారు. పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేలాది సంఖ్యలు హాజరయ్యారు. రథంపై ఉన్న స్వామి అమ్మవార్లను దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

తేరుపై ఉన్న స్వామివారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. కదిరి డి.ఎస్.పి శ్రీలత ఆధ్వర్యంలో సీఐలు ఎస్ఐలు రథం వద్ద పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి



ఎక్కడైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని, పైప్లైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. గార్లదిన్నె, పామిడి మండలాల పరిధిలో ఎన్ని తాగునీటి పథకాలు ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయి, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న తాగునీటి పథకాలు, పామిడి మండల కేంద్రంలో ఉన్న శ్రీ సత్యసాయి మంచినీటి పథకం పంప్ హౌస్ ద్వారా రోజుకి ఎన్ని లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నారు, ఎన్ని లీటర్ల నీరు సరఫరా చేయాల్సి ఉంది, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా అవసరమైన చోట తాగునీటి పథకాలకు మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఇబ్బంది ఎదురు కాకుండా తాగునీటిని ప్రజలకు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడ తాగునీటికి ఇబ్బంది ఉంది అనేది అధికారులు ముందుగానే తెలుసుకోవాలని, సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ జవహర్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కల్యాణి, ఎంపీడీవో వెంకటమ్మ, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి జిల్లాలో ఘన స్వాగతం

మొదటి పేజీ తరువాయి



గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ నుంచి తాడపత్రి సర్కిల్ వరకు ఎటు చూసినా జనాలతో కిక్కిరిసిపోయింది. గుత్తి పరిసర ప్రాంతం మొత్తం గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలతో పెద్ద ఎత్తున జనసంద్రంగా మారింది. ఎటు చూసినా జనాలే కనిపించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి హెూదాలో ఆయన బస్సుయాత్ర ప్రారం భించినప్పటి నుంచి పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికేందుకు తండోపతండాలుగా ప్రజలు వస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రను కొనసాగించేందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగానే కడప జిల్లా నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర కర్నూలు జిల్లా ముగించుకుని అనంతపురం జిల్లాలోకి ప్రవేశించింది. గుత్తి పట్టణం అనంతరం పామిడి జంక్షన్, కల్లూరు జంక్షన్, గార్లదిన్నె మీదుగా అనంతపురం నగరానికి చేరుకున్నారు. ఆయనకు గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి గుత్తిలో స్వాగతం పలకగా, కల్లూరు సమీపంలో రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం నగర శివారులోని పాములాయి వద్ద అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన బస్సుయాత్ర అత్యంత విజయవంతంగా జిల్లాలోకి ప్రవేశించింది. ఉదయం నుంచి బస్సు యాత్ర రాత్రి వరకు అశేష జన సందోహం మధ్య కొనసాగింది. అనంతపురం కి రాత్రి బస్సు యాత్ర చేరుకోగా ఆయనకు స్వాగతం పలికేందుకు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున వేచి ఉన్నారు. సాయంత్రం ఐదు గంటలకు అనంతపురం చేరుకోవాల్సి ఉండగా 9 గంటలైనా బస్సుయాత్ర అనంతపురం పట్టణానికి చేరుకోలేదు. అయినప్పటికీ ప్రజలు ఆయన రాక కోసం పెద్ద ఎత్తున వేచి చూశారు. అనంతపురం నగరంలోని తపోవనం సర్కిల్ నుంచి రాప్తాడు సర్కిల్ కు చేరుకొని అక్కడి నుంచి శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని సంజీవపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస చేశారు.



## టీడీపీలో జోష్

మొదటి పేజీ తరువాయి

ఈ వలసలు కొనసాగుతున్నాయని ఆమె అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చామన్న అభిప్రాయంతో ఉండవద్దని.. మీరంతా పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. వైకాపా జిల్లా కార్యదర్శి చిన్న పెద్దన్న, ప్రేమసాయి, చలిచీమల శ్రీనివాసులు, చదువు నరసింహులు, చింతకాయల మాదన్న, చింతకాయల నరేష్ మరియు అదే గ్రామానికి చెందిన బీజేపీ రామగిరి మండల కన్వీనర్ గొల్ల కృష్ణయ్య, గొల్ల బాలాజీ తదితరులు ఉన్నారు.

## మండలంలో మొదలైన వైకాపా ఎన్నికల ప్రచార కార్యక్రమం

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాయనపల్లి, ఉప్పరపల్లి



గ్రామాల్లో మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో వైకాపా అసెంబ్లీ అభ్యర్థి దీపిక వేణు నేతృత్వంలో శనివారం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటా కరపత్రాలను పంచుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని వారు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూపురం అసెంబ్లీ పరిశీలకులు వలివేటి రాజారెడ్డి, వైకాపా నేతలు కొండూరు వేణుగోపాలరెడ్డి మధుమతి రెడ్డిలు మాట్లాడుతూ, హిందూపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ అభ్యర్థిగా దీపికావేణు, ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు ఓట్లు వేసి అధిక సంఖ్యలో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి లీలావతి,నాయకులు తిప్పన్న, చలపతి, గంగప్ప, లక్ష్మీనారాయణ రెడ్డి, శివశంకర్ రెడ్డి ,జయశంకర్ రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**నారారిమణులతో చార్చా గోష్టిలో మడకశిర ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్**



**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రన్ని ఆర్థిక మాంధ్యము నుండి గట్టెక్కించి సుస్థిర సుపరిపాలన అందించే ఏకైక వ్యక్తిపరిపాలన దక్షుడు ఆర్థిక సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమ వుతుందని శనివారం సాయంత్రం పార్టీ కార్యాల యంలో నిర్వహించిన నారిమణులతో చర్చ గోష్టి లో మడకశిర నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ పేర్కొన్నారు పార్టీ కార్యాలయంలో తొలుత నారీమణులతో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకా లనువివరిస్తూ రాష్ట్రం బాగు పడాలంటే చంద్రబా బునాయుడు మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన కోరారు.చంద్రబా బు పాలనలో సిలిండర్లకు , రైతులకు సబ్సిడీ రుణాలు, మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలుసక్రమంగా అందాయని అయితే నేడు రాక్షస పాలనలో అవి నిర్వీర్యం అయ్యాయని ధ్వజమెత్తారు. ఆ శాశ్వత సంక్షేమ పథకాలు నిర్వీర్యంగా అందాలన్న మరో మారుటిడిపికే పట్టం కట్టాలని సూచించారు మహిళలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ హయాం లోనే మహిళలు అభివృద్ధి చెందారని పునరుద్ఘ డించారు. సమావేశంలో అభ్యర్థి తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



# కిటకిటలాడిన దుకాణాలు..

కదిరి, మేజర్ న్యూస్ : లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం సందర్భంగా శనివారం కదిరి పట్టణంలో దుకాణాలు భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా స్వామి వారి రథం పై చెల్లి ధవనం, మిరియాలు, పసుపు, కుంకుమ లకు భలే గిరాకీ ఏర్పడింది. ముఖ్యంగా శ్రీవారి భక్తులు సమర్పించే కదిరి దవనం, కదిరి మల్లెపూలు సుగంధ ద్రవ్యాలతో సువా సనలు వెదజల్లాయి. వీటిని కొనుగోలు చేయ డానికి భక్తులు అధిక సంఖ్యలో దుకాణాల వద్ద క్రిక్కిరిశారు. కుంకుమ ఇతర రంగులను కొనుగోలు చేయడానికి మహిళలు క్యూ కట్టారు. ఇతర ప్రాంతాల నుంచి కదిరి శ్రీవారి బ్రహ్మోత్సవానికి వచ్చిన భక్తులు కుటుంబంలో ఆడ పిల్లలు ఉంటే వారికి కుంకుమ, గాజులు కొనుగోలు చేయడం ఇక్కడికి సంప్రదాయం. ఇందులో భాగంగానే మహిళలు కుంకుమ గాజులు ఇతర వస్తువులు కొనుగోలులో నిమగ్న మయ్యారు. వీటితో పాటు మిఠాయిల షాపుల వద్ద బొరుగులు ఇతర తీపి పదార్థాలు కొనుగోలు చేయడానికి సైతం భక్తులు ఎగబడ్డారు.

## విద్యార్థి ఉద్యమాల విజయం..

- ఎడిఫై పాఠశాల అడ్మిషన్లు నిబంధనలకు విరుద్ధం..
- డీఈఓ ప్రకటన పట్ల హర్షం..
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం వడియంపేట సమీపంలో ఉన్న ఎడిఫై వరల్డ్ స్కూల్ అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తోందని ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు చేసిన ఉద్యమం విజయం సాధించింది. డిఈఓ వరలక్ష్మి ఆ పాఠశాలకు అనుమతులు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు అడ్మిషన్లు చేస్తే తాము బాధ్యత వహించమని ప్రకటన చేయడం పట్ల ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్జెడి, డీఈవో, డిప్యూటీ డిఇఓ లకు ఎస్ఎఫ్ఐ జిల్లా శాఖ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పరమేష్ పేర్కొన్నారు.

## రసాయన నీటి వ్యర్థాలతో జయమంగలి నది కలుషితం



పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలం కాలువపల్లి నిషా గార్మెంట్స్ బట్టల తయారీ కంపె నీల నుంచి రసాయన వ్యర్థాల నీటిని జయ మంగలి నది పరివా హక ప్రాంతంలో తరచూ లీకేజీ ల అవడంతో జయ మంగలి నది పరివా హక ప్రాంతం కలుషితం అవు తుంది. 100 అడుగుల దూరంలో తాగునీటి బోర్లు ఉండి ఈ నీటితో లీకేజీలతో కలుషితం అవుతున్నాయి అంటూ స్థానిక రైతుల ఆందో ళన చెందు తున్నారు. దానికి తోడు మూగజీవాలు కూడా ఆ నీటిని తాగి అనారోగ్య పాలవు తున్నాయి. ఈ పైప్ లైన్ ను తాత్కాలికంగా కాకుండా పూర్తి నిబద్ధతతో లీకేజీలు లేకుండా చేయకపోతే రైతులమైన మేము ఆందోళన చేస్తామని స్థానిక పశు కాపర్లు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఈ పైప్లైన్ లీకేజీల వల్ల తాగునీటి బోర్లు కూడా ప్రమాదపుటంచన ఉన్నాయన్నడానికి ఈ లీకేజీలే కారణం. ఇప్పటికైనా స్పందించి ఆ లీకేజీలు లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలని స్థానిక రైతులు వాపోతున్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న నగర మేయర్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఈద్గా మసీదులో శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ లో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైయస్సార్సీపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్ల బేగ్ లతో కలిసి పాల్గొన్నారు. మసీదులో సామాన్య వ్యక్తులతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొని వారితో పాటు కలిసి ఇఫ్తార్ ను విరమించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషణ్, పాల్గొన్నారు.



# శ్రీ చౌడేశ్వరిదేవి పునఃప్రాణప్రతిష్ఠ దిగ్విజయం

- దైవకార్యం చేయడం నా పూర్వజన్మ సుకృతం..
- లేపాక్షి దేవాలయ కమిటీ చైర్మన్ రమానందన్..





**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి పునఃప్రాణ ప్రతిష్ట దిగ్విజయం గా జరగడం చాలా ఆనందదాయకం, ఇలాంటి దైవకార్యాన్ని నా చేతుల మీదుగా నిర్వహించడం పూర్వజన్మ సుకృతం, మా పూర్వీకులు చేసుకున్న పుణ్యఫలం అని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. చోళ సముద్రం లోని చౌడేశ్వరి దేవి ఆలయంలో శనివారం నాడు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఎన్నారై కేశవమూర్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చోళ సముద్రం గ్రామంలో నెలకొన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం ప్రాశస్త్యం గురించి వివరించారు. 1517 వ సంవత్సరంలో శ్రీ కృష్ణ దేవరాయలు నిర్మించిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం లో ఆనాటి శిలాఫలకాలు సాక్ష్యాలుగా నిలిచాయని, చేనేత కులస్తులు తొగటవీర క్షత్రియులు నేసే మగ్గాల పై విధించిన పన్నులతో ఈ ఆలయాన్ని నిర్మించడం జరిగిందని ఈ విషయాన్ని శాసనంలో లిఖించబడిందన్నారు. ఈ ఆలయానికి వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు అనేకమంది అమ్మవారి దర్శనార్థం వచ్చి వెళ్తుంటారని చాలా శక్తివంతమైన దేవిగా ప్రసిద్ధి గాంచిందని పేర్కొన్నారు. ఇలాంటి పురాతనమైన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పునః ప్రతిష్ట ఇటీవల దాదాపు పది లక్షల రూపాయల వ్యయంతో రంగు లు వేసి నూతన హంగులతో పునరుద్ధీక రించడం జరిగింది అన్నారు. ఆలయ ప్రాంగణాన్ని కేశవమూర్తి తన సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరిగింది అని పేర్కొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి విగ్రహానికి రంగులు వేయడంతో పాటు మన ప్రాణ ప్రతిష్ట చేయాలని పెద్దలు నిర్ణయించారని వారి నిర్ణయం మేరకు రమానందన్ ఆ కార్యక్రమాలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో వడం జరిగిందని వారు పేర్కొన్నారు. దాదాపు 10 లక్షల రూపాయల వ్యయంతో అమ్మవారికి పునఃపురాణ ప్రతిష్టతో పాటు ఆలయానికి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారని కేశవమూర్తి పేర్కొన్నారు. అనంతరం రమానందం మాట్లాడుతూ, చౌడేశ్వరి దేవి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దెందుకు తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు.

అమ్మవారి కృపతోనే ఆలయాన్ని అభివృద్ధి చేశానన్నారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు పార్కింగ్ స్థలాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. వీరభద్రస్వామి దేవాలయ చైర్మన్గా తాను నిర్వహించాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు. లేపాక్షి గ్రామస్తుల సహకారంతో లేపాక్షి వీరభద్రాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కొందరు ఉపాధ్యాయులకు మూల్యాంకనం నుండి మినహాయింపు ఇవ్వండి : యుటిఎఫ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులు, గుండె, కిడ్నీలకు సంబంధించిన వ్యాధిగ్రస్తులను, ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులను, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులను, చంటి బిడ్డ తల్లులు, గర్భిణీ ఉపాధ్యాయినిలు, ఈ మధ్యకాలంలో వివిధ కారణాల రీత్యా ఆపరేషన్ చేయించుకున్న ఉపాధ్యాయులను, మూల్యాంకన విధుల నుంచి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిఇఓ ఆఫీస్ ఎడి క్రిష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూల్యాంకన కేంద్రంలో సరిపడా స్పెషల్ అసిస్టెంట్లను నియమించాలి. ఉపాధ్యాయులకు సరిపడు బల్లలను కుర్చీలను ఏర్పాటు చేయాలి. ఉక్కపోత ఎక్కువగా ఉన్నందున సరిపడు ఫ్యాన్లను ఏర్పాటు చేయాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున సరిపడు చల్లటి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ 60 సంవత్స రములు దాటిన వారికి మూల్యాంకన విధుల నుంచి మినహాయిం చాలి. మూల్యాంకనం చేయడానికి రోజుకు ఒక్కొక్కరికి 20o20 పేపర్స్ ను మాత్రమే ఇవ్వాలి. మహిళలకు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అలాగే అత్యవసర వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. పరీక్ష జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనం రెమ్యూనరేషన్ మూల్యాంకనం అనంతరం వెంటనే మూల్యాంకనం చేసిన వారి ఖాతాలకు జమ చేయాలని. ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశము కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రమణయ్య సహాధ్యక్షురాలు సరళ కోశాధికారి రాఘువేంద్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ కార్యదర్శి ప్రమీల వివిధ మండలాల నాయకులు వీరేశ్వరాచారి చంద్రమోహన్ గంగాధర్ రాజేంద్ర వెంకట నాయుడు ఆదిశేషప్ప పాల్గొన్నారు.



ఏడి కృష్ణయ్యకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

# ఘనంగా శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ డిగ్రీ కాలేజ్ డే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ సాయి మాస్టర్ మైండ్స్ డిగ్రీ కళాశాలలో కాలేజ్ డే ను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రైల్వే సీఐ డి. నాగరాజు, జేఎన్టీయూ ప్రొఫెసర్ టి నాగరాజు రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ , నైతిక విలువల గురించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు.

నేటి సమాజంలో ఉద్యోగం సాధించాలంటే కమ్యూనికేషన్ చాలా అవసరమని తెలిపారు. గౌరవ అధ్యక్షులు పి బసవయ్య మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ మంచి ఉద్యోగం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ , ప్రిన్సిపల్ రమేష్, పాల్గొన్నారు.



## 4న ధర్మవరానికి

# సత్యకుమార్ రాక

-సత్య కుమార్ వెనుక శ్రీరామ్ ఉన్నాడు అది మర్చిపోవద్దు

-ధర్మవరం పేరు ఇప్పటికే ఢిల్లీలో వినిపిస్తోంది

-ఎన్నికల తర్వాత అది మారు మ్రోగాలి

-పార్టీ శ్రేణులకు ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు





**ధర్మవరం మేజర్ న్యూస్** కేవలం సింబల్ మాత్రమే మారింది.. మిగిలినదంతా సేమ్ టు సేమ్ అని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పొత్తుల్లో భాగంగా ధర్మవరం టికెట్ బిజెపికి వెళ్లిన నేపథ్యంలో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులకు ఆయన ధైర్యాన్ని ఇచ్చారు. బిజెపి అభ్యర్థిగా బరిలో దిగబోతున్న సత్యకుమార్ ఏప్రిల్ 4వ తేదీన ధర్మవరం రానున్న నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. శనివారం బత్తలపల్లి తాడిమర్రి, బత్తలపల్లి మండలం ధర్మవరం టౌన్, ధర్మవరం రూరల్ ప్రాంతాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గం తనకు చాలా పాఠాలు నేర్పిందన్నారు. వాస్తవంగా ఐదేళ్ల క్రితం ఉన్న పరిటాల శ్రీరామ్ వేరు ఇప్పుడు ఉన్నది వేరని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడవద్దని.. అప్పుడు ఎప్పుడూ ధర్మవరం నియోజకవర్గ నాయకులకు అండగా నేనున్నానన్నది మర్చిపోవద్దన్నారు. కొంతమంది ఓడిపోగానే పార్టీలు మారి కార్యకర్తలను వదిలేసే టైపు నేను కాదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఇక్కడ సింబల్ మాత్రమే మారిందని.. మనకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. ముఖ్యంగా సత్య కుమార్ ఒక జాతీయ స్థాయి నాయకుడని.. అలాంటి వ్యక్తి ఈ ప్రాంతానికి రావడం మనకు ఎంతో మంచిదన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆశయాల్ని సత్యకుమార్ ద్వారా మనం సాధించవచ్చని అన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు అప్పుడే తమ ఆటలు మొదలు పెట్టారని వారందరికీ హెచ్చరించి చెప్పండి అని శ్రీరామ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థిగా కనిపిస్తున్నది సత్య కుమార్ అయినప్పటికీ.. ఆయన వెనుక పరిటాల శ్రీరామ్ ఉన్నాడని ధైర్యంగా చెప్పాలని సూచించారు. ఇప్పటికే ధర్మవరం పేరు ఢిల్లీ స్థాయిలో వినిపించిందని.. ఇప్పుడు సత్యకుమార్ గెలుపు తర్వాత ధర్మవరం పేరు మారు మ్రోగాలని శ్రీరామ్ అన్నారు. నిన్నటి వరకు మనం ఇద్దరు శత్రువులతో పోరాడమని.. ఇక ఎన్నికల పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులకు సూచించారు. ఏప్రిల్ 4వ తేదీన సత్యకుమార్ ధర్మవరం వస్తున్నారని.. ఆయనకు ఘన స్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.

# వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్న ప్రజలు

-రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతోంది



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే మన విజయం కూడా ఖాయమని, జగన్ రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారన్నారు. వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పును ఏపీ ప్రజలు కోరుకుంటున్నారు. మన యువత భవితకు కావాల్సిన నమ్మకం, భరోసాని ఈ జగన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేడని, రాష్ట్రాన్ని జగన్ అప్పుల పాలు చేశాడని, ఒకటో తారీఖు నాటికి ఎవరికి జీతాలు అందడంలేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయి. పెన్షన్ దారులకు ప్రతినెలా నెల ఒకటో తారీఖు నాటికి పెన్షన్ అందుతుంది. టీడీపీ, బీజేపీ, జేస్పీ చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదు. దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఇప్పటి వరకు 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచారు. మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు పెంచడం ఉండదని హామీ ఇస్తున్నాము. పేదవాడి కడుపు నింపే అన్నా క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తరువాత తెరుస్తాం. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టి బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. ఎన్నో సాగు, తాగు నీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించింది. ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ, విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాము. ఐదేళ్లలో టీడీపీ సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేసింది. నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలో అయిన పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయి. 'అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, తల్లికి వందనం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15,000లు, అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు అందజేస్తామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని, 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు రూ. ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉంటుంది. బీసీ వర్గాలకు 50 ఏళ్ల నుంచి పింఛన్ అందజేస్తామన్నారు. మహిళలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తాం వైసిపిపార్టీ కి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమని సవితమ్మ తెలియజేశారు.

# ఖాద్రీశుడి భక్తులకు అన్నదానం చేసిన అహ్మద్‌వలి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం సందర్భంగా లక్షలాది భక్తులు బ్రహ్మ రథో త్సవం చూసేం దుకు తరలివచ్చారు. రథోత్సవానికి తరలి వచ్చిన భక్తులకు తెలు గుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్య క్షుడు ఆధ్వ ర్యంలో పట్టణంలోని నిజాం వలి కాలనీ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.నల్ల చెరువు, తనకల్లు, మదనపల్లి, ములకల చెరువు తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన స్వామి వారి భక్తులకు అన్నదానం చేసి వారి ఆకలని తీర్చారు. లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం సందర్భంగా అన్నదానం చేయడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ ఆయుబ్ ఖాన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెపి సల్మాన్ ఖాన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సవితమ్మను కలిసిన గోరంట్ల తెదేపా నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ తెదేపా అభ్యర్థి సవితమ్మను గోరంట్ల పట్టణానికి చెందిన తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సవితమ్మను అధిష్ఠానం ఎంపిక చేయడం జరిగింది. దీంతో గోరంట్ల పట్టణానికి చెందిన రాష్ట్ర ఎస్సీ కమ్యూనిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవరకొండ ఉమా శంకర్, బిసి కార్యదర్శి గిరిదర్ గౌడ్, మైనార్టీ నాయకుడు అజమతుల్లా, మామిడికాయల హరి లు ఆమెను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కృషి చేస్తామన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ

# ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవానికి తరలి వెళుతున్న భక్తులకు బస్టాండ్ పరిసర ప్రాంతంలో భక్తాదులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ శివారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమని పలువురు భక్తులు వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులాన్ని గుర్తించని

# చంద్రబాబుకు గుణపాఠం తప్పదు

- ఎస్ఆర్ ఆంజనేయులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఉన్న వడ్డెర కులాన్ని గుర్తించని చంద్రబాబుకు త్వరలో జరగబోయ్యే ఎన్నికల్లో వడ్డెర కులం ఓట్లతో గుణపాఠం తప్పదని వడ్డెర జాతీయ అధ్యక్షుడ న్యాయవాది ఎస్ ఆర్ ఆంజనేయులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నుండి ఆ పార్టీకి అండదండగా 80 శాతం మంది వడ్డెర కులస్తులకు అనేక ఏళ్ళు గా చట్టసభల్లో అవకాశం కల్పించకుండా వడ్డెర కులానికి చంద్రబాబు నారా లోకేష్ పలు సభల్లో వడ్డెర కులానికి చెందిన వారికి ఎమ్మెల్యే ఎంపీ సీట్లు కేటాయిస్తామని చంద్రబాబు అనేక సార్లు హామీ ఇచ్చి చివరికి వడ్డెర్లకు న్యాయం చేయకుండా తెలుగుదేశం పార్టీలో ఉన్న ఇదే బిసి కులానికి చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిది వడ్డెర కులస్తులు నమ్మకద్రోహులు అంటూ ప్రచారం చేసి దూషించిన వారికి సైతం ఎంపీ ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని ఎస్ ఆర్ ఆంజనేయులు చంద్రబాబు తీరుపై మండిపడ్డారు. 2014 అధికారంలోకి రావడంకోసం వడ్డెర్లకు ఎమ్మెల్సీ ఇస్తామని, వడ్డెర్లను ఎస్టీ చెర్చుతామని చెప్పి అధికారంలోకి వచ్చాక వడ్డెర్లకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆయన అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వడ్డెర్లకు 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఇస్తామని చెప్పి మోసం చేశానని ఆయన అన్నారు.రాష్ట్ర జనాభాలో 8 శాతం ఉన్న వడ్డెర్లకు ఒక ఎమ్మెల్యే, ఎంపీ సీటైనా కేటాయించలేదని దీన్ని బట్టి చూస్తే బీసీలైన వడ్డెర్లపైన చంద్రబాబు కపట ప్రేమ చూపిస్తున్నారే తప్ప వడ్డెర్లకు టీడీపీపార్టీ చేసేది ఏమిలేదని అర్థమైపోయింది ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రతి వడ్డెర బిడ్డ ప్రతి బీసీ బిడ్డ మేల్కొని చంద్రబాబు ఇంటికి పంపాలని టీడీపీని పాతాళానికి తొక్కివేయాలని న్యాయవాది ఎస్.ఆర్ ఆంజనేయులు పిలుపునిచ్చారు.



## అడుగడుగునా భక్తులకు ఆతిథ్యం

**– అన్నదాన కేంద్రాలు.. తాగునీరు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ**

**– దాతృత్వాన్ని చాటిన కదిరి పట్టణ దాతలు**

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి లక్ష్మీనరసింహా స్వామి బ్రహ్మ రథోత్స వంకు వచ్చిన లక్షలాది మంది భక్తులకు అడుగడుగున కదిరి పట్టణంలోని దాతలు అన్నదాన కేంద్రాలు, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ, అరటిపండ్లు, బిస్కెట్లు, ఉప్మా, పులిహోర, ఇతర ఆహార పదార్థాలు ఏర్పాటు చేశారు. వేమారెడ్డి కూడలి, బైపాస్ రోడ్డు, జీవి మాను సర్కిల్, కోనేరు వెలుపల భాగంలో మున్సిపల్ కార్యా లయం, పశు వైద్య శాఖ కార్యాలయం అన్నదాన కేంద్రాలు ఏర్పాటు చేశారు. బత్తుల సౌకర్యార్థం చలు పందిళ్ళని సైతం వేశారు. ఏపీ అగ్రస్ అండ్ సీడ్స్ ప్రతాప రెడ్డి, ఆక్వా గణేష్ మిత్ర బృందం వెంకట్ రెడ్డి, నారాయణ స్కూల్ ఉపాధ్యా యులు, విద్యుత్ ఉద్యోగులు, కౌశిక్ హెూటల్ యాజ మా న్యం, ముత్యం రెడ్డి కుటుంబ సభ్యులు, విద్యుత్ ఉద్యోగులు, ఎస్వి కన్స్ట్రక్షన్స్, అయ్యప్ప సేవా సమితి, హిందూ పూర్ రోడ్డులో కిషన్ మిత్రమండలి ఆధ్వర్యంలో పాటు పదార్థానికి చెందిన పలువురు దాతలు అన్నదానాలు చేసి కదిరి పట్టణ ఖ్యాతిని మరింత పెంచారు. ప్రతి సంవత్సరం బ్రహ్మరథోత్సవానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్నదానం చేస్తూ కదిరి పట్టణ దాతలు దాతృత్వాన్ని చాటారు.

## పులమతిలో టిడిపి శ్రేణులు ఇంటింటా ప్రచారం



లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పులమతి గ్రామంలో శనివారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. మొదట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల హామీల కరపత్రాన్ని పంచిపె డుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త శ్రీనివాసరావు,మండల టిడిపి కన్వీనర్ జయప్ప,తెలుగుదేశం నేత నాగరాజులు తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ బరిలో ఉంటారని మూడోసారి అతనిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్, నాగలింగారెడ్డి , అశ్వర్థ నారాయణ, తిమ్మారెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహప్ప, బాబావలి,మూర్తి, రామాంజి, హరి ప్రసాద్, మాజీ సర్పంచ్ నారాయణప్ప, హనుమంతు, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్ ,కోడిపల్లి నాగరాజు, చంద్రశేఖర్ గౌడ్, ఈడిగ రమేష్, మాజీ ఎంపిటిసి రామచంద్ర, గోపాల్, డైలీ శ్రీరామప్ప , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిని వీడి వైఎస్ఆర్సిపిలో చేరిక..

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మండెంవారి పల్లికి చెందిన 20 కుటుం బాల టిడిపి శ్రేణులు శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఆయన కార్యాలయంలో కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరామని తెలిపారు. అదేవిధంగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్య ధిక మెజారిటీ సాధించ డానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగి ల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ షామీర్, సర్పంచ్ శ్రీరాములు, వైసీపీ శ్రేణులు శ్రీ హరి, శివకుమార్, ఫక్రుద్దీన్, అస్లాం, హరి, కె. నాగార్జున నాయుడు, ఏలేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలు అధికార మార్పును కోరుకుంటున్నారు

**– టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్**

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు జరుగబోవు ఎన్నికల్లో తమ ఓటు హక్కు ను వినియోగించుకొని అధి కార మార్పును కోరుకోంటూ మరోప్రక్క ఉమ్మడి పార్టీకి జై కొట్టేందుకు సన్నద్ధం అయ్యా రని నియోజవర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం పట్టణం లోని పెనుకొండ రోడ్డులో వుంటున్న పార్టీ కార్యాల యంలో ఆయన తండ్రి , మాజీ ఎమ్మెల్యే ఈరన్న పార్టీ శ్రేణు లతో కూడి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావే శంలో మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని జిల్లా పర్యటన చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి అని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోల్పోయా రని ధ్వజం ఎత్తారు. జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు తాండవి స్తున్న, కరువులో ప్రజలను అదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని



ఆరోపించారు. మరో ప్రక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన ఐదు సంవత్స రాలలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచినారని తూర్పార పెట్టారు. భవిషత్ లో తెలుగు దేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రైతుల, ప్రజల సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమా వేశంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికారిక చేర్మేన్ పాండు రంగప్ప, మాజీ ఎంపిపిలు అశ్వత్థ రామప్ప, అరుణ ఆదినారాయణ, బొజ్జప్ప, మాజీ మండల కన్వీనర్ రామాంజీ నేయులు, తాలుకా రైతు సంఘం అధ్యక్షులు రాజగోపాల్, సింగల్ విండో డైరెక్టర్ రామన్న, ఈశ్వర్ సాగర్, మూర్తి, నరసింహ, క్రిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పట్టు రైతుల బకాయిలు విడుదల చేసి

# ఓట్లు అడగండి జగన్ సార్!!

**– పట్టు రైతు సంఘం నేతల డిమాండ్**

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వుంటున్న పట్టు రైతులు, వీవర్స్, లీల ర్స్ లకు అందాల్సిన ఇన్సెం టివ్ బకాయిలను విడుదల చేసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సార్ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వెళ్ళాలని పట్టు రైతుసంఘం నాయకులు డీమాండ్ చేసారు. శనివారం రైతు సంఘం నేతలు సోమ కుమార్, రామకృష్ణా రెడ్డి, నర్సేగౌడు, వేమారెడ్డి తదితరులు మాట్లాడుతు 2019 లో జగనన్న పాదయాత్రలో పట్టు రైతులకు రావలసిన నాలుగు కోట్ల రూపాయల బకాయిల అందించడంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశాడ ని వైకాపా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పట్టు రైతులకు అందాల్సిన బకాయిలు అంది వ్వడంతో పాటు కిలో బైవోల్టన్ పట్టు గూళ్లకు నూరు రూపాయలు ఇన్సెంటివ్ ఇస్తానని మాట ఇచ్చి మడమ తిప్పారని ఆరోపించారు. మాటల చాతురతతో రాష్ట్రవ్యాప్తంగా ఉంటున్న పది లక్షల మంది రైతులు రీలర్లు వీవర్లు ఓటు బ్యాంకుగా వాడుకొని నేటికి చిల్లి గవ్వ కూడ విదిల్చకుండా జగనన్న ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. అంతేకాకుండా ఇప్పటి వరకు పట్టు రైతులకు అందుతున్న అన్ని రకాల సబ్సిడీలను ప్రభు త్వం నిలిపివేయడం దారుణం అని ధ్వజం ఎత్తారు. కాగా పట్టు రైతులు వీవర్స్ , రీలర్స్ పడుతున్న ఇబ్బందులను వైయస్సార్సీపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్య క్షులు నవీన్ నిశ్చయల్ సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా జగన్ దృష్టికి తీసుకు కెళ్ళినప్పటికి పరిష్కారంకు నోచుకోక పోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికే పట్టు రైతులు రైతు సంఘాలు కూడా అన్ని రకాలు గా నిరసనలు తెలిసిన ఫలితం శూన్యం అయ్యిందన్నారు. తమ కందాల్సిన బకాయిలు విడుదల చేసిన తర్వాతే వైఎస్ఆర్సిపి పార్టీ ఓట్లు అడగాలని లేనిపక్షంలో మాయ మాటలతో వస్తే మీకు సరియైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా రైతాంగం సిద్దంగా ఉందన్నారు.

## మైనార్టీలను విస్మరిస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెబుతాం

**– మైనార్టీ నాయకులు, ఉలమాలు, ఆఫీజ్ లు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**మైనార్టీలకు ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో అన్యాయం చేస్తున్న అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మైనార్టీ నాయకులు, ఉలమాలు, ఆఫీజ్ లు హెచ్చరించారు. శనివారం వారు స్థానిక ప్రెస్క్లబ్లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం పార్టీలు మైనార్టీలను విస్మరించాయన్నారు. కాంగ్రెస్ అయిన సీటు కేటాయించాలని పిసిసి అధ్యక్షురాలు షర్మిల, రఘువీరా రెడ్డి మైనార్టీలకు అనంతపురం అర్బన్, ఎమ్మెల్యే ఎంపీ టికెట్ కేటాయిస్తే కచ్చితంగా గెలిపించుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించి తద్వారా రాజకీయ కార్య చరణ చేసి మైనార్టీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి మైనార్టీలకు రాజకీయ పార్టీలు నమ్మకద్రోహం చేస్తున్నాయ ని ప్రధాన రాజకీయాల్లో చిన్నచిన్న పదవులు ఇచ్చి అంతటితోనే మైనార్టీల గొంతు నొక్కే విధంగా ప్రవర్తించడం జరుగుతున్నదన్నారు. అనంతపురం అర్బన్ లో 70 వేల ఓటు బ్యాంకు ఉన్న మైనార్టీల సమస్యలను తీర్చడానికి ఒక మైనార్టీ ను ఎన్నుకోవడం తప్ప ప్రధాన రాజకీయ పార్టీలకు ఎంత చెప్పినా ఇప్పటికే పట్టించుకోకుండా ప్రధాన రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్సిపి మైనార్టీలను విస్మరించారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ గుర్తించి మైనార్టీలకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఎంపీ స్థానాలను కేటాయించి న్యాయం చేయాలని తెలుపుతూ సీటు కేటాయిస్తే కచ్చితంగా మైనార్టీ లందరూ కలిసికట్టుగా పని చేసి గెలిపించుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ లందరూ కలసికట్టుగా ఒక రాజకీయ కార్య చరణ ఏర్పాటు చేసుకొని తద్వారా మైనార్టీల సత్తా ఏంటో చూపిస్తామని ఇప్పటికైనా గుర్తించి ప్రధాన రాజకీయ పార్టీల్లో సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐ ఎం ఎం మహబూబ్ బాషా ఎండి హసన్ బషీర్ అహ్మద్, షౌక త్ ఖాన్ ,శర్మాస్, కాంగ్రెస్ మహబూబ్ బాషా , అమ్మ ఆర్గనైజేషన్ షేక్షావలి, అబూబకర్, జాఫర్ ,ఆఫీస్ సబ్ పాల్గొన్నారు.



# వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం.. చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం

## – పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం శెట్టిపల్లి పంచాయతీ, బ్రాహ్మణ కాలువ, బొజ్జి రెడ్డి పల్లి గ్రామాల్లో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథి మరియు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యను తెలుసుకొని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామం పంచాయతీ అభివృద్ధి చెందిందంటే అది ఒక తెలుగుదేశం పార్టీలోనే, వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్ని వర్గాల ప్రజల కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని, జగన్ తన మోసాలని టిడిపికి అంట కట్టి చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పడం జగన్ నైజమని దుయ్యబట్టారు. మద్యం నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని మాట ఇచ్చి మడమతప్పారని విమర్శించారు. మూడు లక్షల ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విద్యుత్ ఛార్జీల తొమ్మిది సార్లు పెంచి కోట్ల భారం నిరుపేదలపై వేసింది నిజము కాదా అని



ప్రశ్నించారు. ఉచిత ఇసుకను రద్దుచేసి వేల కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు.

ఇచ్చిన హామీ లను అమలు చేయలేని ఆసమర్థుడు మోసగాడు జగన్ అని సవితమ్మ విమర్శించారు. కావున రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో మీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపిం చాలని మళ్లీ మన ప్రాంతానికి సాగునీరు, తాగు నీరు, మరిన్ని పరిశ్రమలు రావాలంటే నారా చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేసుకుంటేనే మరింత అభివృద్ధి చెందుతుందని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# మైనార్టీల పక్షపాతిగా జగన్ ప్రభుత్వం..

## – నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మైనార్టీలకు పక్షపాతిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచిందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బెగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియాజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ లు స్పష్టం చేశారు. నగరంలోని లక్ష్మీ నగర్ లో ఉన్న హుస్సేనీయా మసీదులో శనివారం మధ్యాహ్నం ముస్లిం మైనార్టీల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లింలకు పెద్దపీట వేశారని తెలిపారు. అనంతపురం జిల్లాలో ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారిని రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. అనంతపురం నగరానికి చెందిన ముస్లిం మైనార్టీలకు రాజకీయంగా అవకాశాలను మెరుగుపరిచారని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి



అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటును అందించాలని కోరారు. తమది ప్రజా పాలన ప్రభుత్వమని తెలియజేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా ఇసాక్ కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, జిల్లా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్ పీరా, నాయకులు చింతకుంట మధు, ఏ వన్ రఫీ, నదీమ్ అహమ్మద్, శేక్షావలి, కేయం భాష, హబీబుల్లా, జావీద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భవాని స్వగృహానికి టిడిపి అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్..

## – సంపూర్ణ సహకారం అందిస్తాం : భవాని రవికుమార్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ టికెట్ ను తెలుగుదేశం పార్టీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు కేటాయిస్తూ టీడిపి అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ తన విజయానికి సహకరించాలని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ను ను కోరారు. శనివారం భవాని స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భవాని రవికుమార్ మాట్లాడుతూ.. పొత్తుధర్మం పాటించాలన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసా వహిస్తూ టిడిపి విజయానికి కృషి చేస్తామన్నారు. దగ్గుపాటి ప్రసాద్ కు జనసేన పార్టీ తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ కార్యకలాపాలు విస్తృతంగా కొనసాగించాలి

## – జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థలు, కంపెనీలు ఇచ్చే సిఎస్ఆర్ విరాళాలలలో కొంత భాగాన్ని ఆయా కంపెనీలు కొలువై ఉన్నచోట కొంతమేర ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో కియా కంపెనీ అనుబంధ సంస్థ (హుందాయి మోబిస్) కంపెనీ ప్రతినిధులు జిల్లాలోని వివిధ అంగన్వాడి కేంద్రాలకు 44,13,436ల విలువగల పరికరాలు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి హూహ మిన్, మేనేజర్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి లక్ష్మీ కుమారి మాట్లాడుతూ జిల్లాలో వివిధ అంగనవాడి కేంద్రాలలో పిల్లలు ఏ వయసులో ఎంత బరువు ఉండే మిషన్ 2741, ఇన్ఫంటో మీటర్ 600, పెద్దల బరువు కొలమానం 600, స్టేడియో మీటర్ 600 అందజేశారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తూనికలు కొలతల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## – తూనికలు కొలతల శాఖ అధికారి సుధాకర్

**తాడిపత్రి మేజర్ న్యూస్:**
తూనికలు కొలతల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవులి తూనికలు కొలతల శాఖ అధికారి సుధాకర్ అన్నారు. పట్టణంలోని ఫిల్లింగ్ స్టేషన్లో తూనికల కొలతల శాఖ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు.

తాడిపత్రి పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న హనుమాన్ ఫిల్లింగ్ స్టేషన్లో వినియోగదారుల అందిస్తున్న సేవలు నాణ్యంగా ఉన్నాయని తూనికల కొలతల శాఖ అధికారి సుధాకర్ అన్నారు. పట్టణంలోని కొందరు ఫ్యూయల్ ఫీలింగ్ స్టేషన్లలో అవకతవకలు జరుగుతున్నాయి అన్న ఆరోపణలూ, ఫిర్యాదులు అందడంతో తనిఖీలు చేపట్టామని సుధాకర్ అన్నారు. వినియోగదారులకు సరైన సేవలు అందించకుండా తూనికలు కొలతలలో ఎలాంటి



అవకతవకలకు పాల్పడినట్లు తమకు ఫిర్యాదు అందినా విచారణ చేస్తామని, రుజువైతే కఠిన చర్యలు ఉంటాయని సుధాకర్ అన్నారు.

# కనుల పండువగా
# ఖాద్రీశుడి బ్రహ్మరథోత్సవం



తేరును చూసి గోవిందు నామ స్మరణ చేస్తున్న చిన్నారి

హిందూపురం క్రాస్‌లో బ్రహ్మరథోత్సవం



కలశాలకు పూజలు చేస్తున్న దృశ్యం



కుంకుమను కొనుగోలు చేస్తున్న భక్తులు



బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్దారెడ్డి





తేరుపై తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



చౌక్ లో బ్రహ్మరథోత్సవం



బ్రహ్మరథోత్సవంలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్



తేరు వెనుక భాగంలో తెడ్లను వేసి తొక్కుతున్న యువకులు



భక్తుడికి తిరునామం పెడుతున్న దృశ్యం

# గుత్తి, అనంతపురంలో ముఖ్యమంత్రి పర్యటన దృశ్యాలు























